


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

శుక్రవారం 28 నవంబర్ 2025


పేజీలు - 08


### అభివృద్ధి లక్ష్యాలు
# సాధించాలి
**జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**



**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** ప్రభుత్వం చేపడుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యత క్రమంలో లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి వరి ధాన్యం కొనుగోలు, మహిళలపై నేర నియంత్రణ, గంజాయి, మత్తు పదార్థాల నివారణ, సానుకూల ప్రజా దృక్పథం, జీఎస్ డబ్ల్యుఎస్ సేవలు, మున్సిపల్ సేవలు ..మిగతా 2పేజీలో

### నకిలీ అడిషనల్ ఎస్పీ వసంత్ ఎవరు
# స్పందించని డీఎస్పీ
**ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తనికంటి జూవెలర్స్ యజమాని తనికంటి శ్రీనివాసులు, అతని సోదరుడు వెంకట స్వామి కిడ్నప్ ఉదంతంలో నకిలీ అడిషనల్ ఎస్పీ వసంత్ ఎవరని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రశ్నించారు. ..మిగతా 2పేజీలో




### ఎమ్మెల్యేలపై లోకేష్..
# సీరియస్

- మన ఎమ్మెల్యేల్లో భారీ చేంజ్
- నిత్యం ప్రజలతో మమేకం..
- రెగ్యులర్‌గా గ్రీవెన్స్‌సెల్ నిర్వహణ
- పార్టీ నియోజక, మండల, క్లస్టర్ కమిటీల నియామకం పూర్తి
- జిల్లా నేతలు మరింత కష్టపడాలన్న సీఎం, మంత్రి నారా లోకేష్

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్**

పార్టీ గీత దాటినా.. నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. కార్యకర్తలను పట్టించుకోకన్నా ఉపేక్షించేది లేదని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యేలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇదే అంశంపై ఆగ్రహం వ్యక్తం చేసి 15 రోజులు గడవకముందే మరోసారి లోకేశ్ సీరియస్ కావడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. హెచ్చరికల నేపథ్యంలో కడప జిల్లా ఎమ్మెల్యేల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. రెగ్యులర్ గా గ్రీవెన్స్ నిర్వహించడంతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రభుత్వ సర్వేల్లోనూ ఎమ్మెల్యేలకు మంచి మార్కులే పడ్డాయి.

పార్టీ అభివృద్ధి.. కార్యకర్తల సంక్షేమంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు శ్రేణులతో మాట్లాడటం, వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రులు, పార్టీ కీలక నేతలు అందుబాటులో ఉంటున్నారు. మిగతా 2లో..

### కన్నుల పండుగగా
# అయ్యప్ప స్వామి లక్ష్యార్చన
(ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్)



8లో

### డిజిటల్ అరెస్ట్ కేసులో 9 మంది
# నిందితుల అరెస్టు
**నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం**

**ఎస్పీ నచికేత్ విశ్వనాథ్**





**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** పులివెందులలో జరిగిన డిజిటల్ కేసులో 6 మంది నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. గురువారం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ..మిగతా 2పేజీలో

### లింగాల మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా
# బెల్టు షాపులు
**పట్టించుకోని అధికారులు**




**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ప్రతి గ్రామంలోనూ విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపుతుంది. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. పల్లెల్లో బెల్ట్ షాపులు మాత్రం ఏరులై పారుతుంది. మరి కొన్ని గ్రామాలలో అయితే ఈ కల్తీ మద్యం వల్ల కొంతమంది ప్రాణాలే పోయాయి. మరి కొంతమంది లివర్లు కిడ్నీలు పాడై హాస్పిటల్ పాలవుతున్నారు. హాస్పిటల్ చుట్టూ తిరిగి భార్యల తాళిబొట్లు అమ్మి, భూములు తాకట్టు పెట్టి హాస్పిటల్లో చూపించుకునే పరిస్థితి ఈ కల్తీ మద్యం వల్లనే అని ప్రజలు వాపోతున్నారు. ఎక్స్చేంజ్ ..మిగతా 2పేజీలో

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న విశ్వనాథరెడ్డి



**బి.కోడూరు, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీనివాసనగర్ వాస్తవ్యులు విశ్వనాథుల జనార్ధన శ్రేష్ఠి (పిఎస్ ప్రధానోపాధ్యాయులు) శ్రీమతి వెంకట రమాదేవిల ఏకైక పుత్రుడు వెంకట శివకుమార్ – కాత్యాయనీ దేవి ల వివాహము బుధవారం ప్రొద్దుటూరులో జరిగింది. అనంతరం పోరుమామిళ్లలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# లింగాల మండల వ్యాప్తంగా విచ్చలవిడగా బెల్టు షాపులు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు మాత్రం బెల్ట్ షాపులపై మామూలు వసూలు చేసుకుని పోతున్నట్టు గ్రామాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. లింగాల మండలం వైడు దాదాపు 40 నుండి 45 బెల్ట్ షాపులు ఉన్నట్లు సమాచారం ఈ బెల్ట్ షాపు నిర్వాహకులనుండి లోకల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి ప్రతినెల 20 తేదీ నుండి 30 తేదీ లోపల 80,000 నుండి 90 వేల వరకు ముడుపులు ముడుతున్నట్టు బెల్ట్ షాప్ యజమానులే బహిరంగంగా అంటున్నారు.

**బెల్టు షాపులపై తూతు మంత్రంగా దాడులు**

ఇలా ఎప్పుడైనా ఓ ప్రకటనలో రాస్తే అప్పుడు తూతూ మంత్రంగా ఆ గ్రామాలలో తిరిగి ఒకటి రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 5 నుండి 10 మద్యం బాటిల్ పట్టుకుని రిమాండ్ కు పంపిస్తారు. గత మాసంలో కల్తీ మద్యం తాగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కల్తీ మద్యంపై చెక్ పెట్టాలని అధికారులకు పలుమార్లు సూచించారు.

**అధికారులు మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు.**

ఇప్పటికైనా జిల్లా ఎక్స్ఛేంజ్ అధికారులు స్పందించి ఇలాంటి వాటిపై చెక్కు పెట్టి బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకొని కల్తీ మద్యం పై దాడులు నిర్వహించి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లింగాల మండల ప్రజలు అంటున్నారు.

# నకిలీ అడిషనల్ ఎస్పీ వసంత్ ఎవరు : స్పందించని డీఎస్పీ

గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ప్రొద్దుటూరులో బంగారు వ్యాపారి తనికంటి శ్రీనివాసులు , ఆయన తమ్ముడు తనికంటి వెంకటస్వామి లను కిడ్నాప్ చేసి, అత్యంత క్రూరంగా కొట్టిన విషయంలో విజయవాడ అడిషనల్ ఎస్పీ అని చెప్పుకున్న అనధికారిక వ్యక్తి వసంత్ ఎవరని, ఇంత జరుగుతుంటే ప్రొద్దుటూరు డిఎస్పి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు డిఎస్పి కార్యాలయంలో వసంత్ అనే వ్యక్తి వచ్చి మాట్లాడారని తమకు సమాచారం ఉందని స్పష్టం చేశారు. మరి పోలీసు అధికారి కాకుండా తుపాకీ గురిపెట్టి నిరపరాదులను బెదిరిస్తారా అని ప్రశ్నించారు. పక్కనే ఉన్న పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారన్నారు. డిఎస్పికి ఈ కేసు అంతా తెలుసని, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసును వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. సెక్షన్లు మారుస్తారే కానీ ఎలాంటి దుర్మార్గమైన చర్యకు పాల్పడేందుకే వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కేసు మార్చారని అన్నారు. ప్రొద్దుటూరు వ్యాపారస్తులు గత ఐదు రోజుల నుంచి భయాందోళనకు గురవుతున్నామని తనకు ఫోన్ చేశారని, పట్టణంలోని బంగారు, వెండి, వస్త్ర వ్యాపారులు చాలా రకాల వ్యాపార సంస్థలు ఉన్నాయని, అందరూ తమకు ఇలాంటి సంఘటన జరిగితే మా పరిస్థితి ఏంటి అని భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన తనకు ఫోన్ చేస్తే వారి ఇంటి వద్దకే తాను స్వయంగా వస్తానని, ఏ సమయంలో అయినా తనకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. ఇకమీదట ఎలాంటి చర్యలు జరగకుండా చూసే బాధ్యత శాసనసభ్యునిగా తనదే అన్నారు. ఇలాంటి సంఘటన జరిగిన దానికి తాము సిగ్గుపడుతున్నామన్నారు. విషయాన్ని డీఐజీ దృష్టికి , ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. ఒక అనధికారిక వ్యక్తి వద్ద తుపాకీ ఎలా వచ్చిందనీ ప్రశ్నించారు. ఇందుకు పూర్తి బాధ్యత ప్రొద్దుటూరు డిఎస్పిదే అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు పాల్గొన్నారు.

# లోకేశ్ సీరియస్..

(మొదటి పేజీ తరువాయి)

గ్రీవెన్స్ ప్రారంభ సమయంలో వచ్చిన విధంగానే నేటికి కార్యకర్తలు, ప్రజలు హాజరుతున్నారు. ఈ విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన లోకేష్ జిల్లాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ కీలక నేతలు కూడా గ్రీవెన్స్ నిర్వహించాలని ఆదేశించారు. అయితే చాలా మంది ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకున్నారు. పార్టీ క్యాడర్‌ను ఏమాత్రం పట్టించుకోకుండా వ్యక్తిగత పనులపైనే శ్రద్ధచూపుతూ వస్తున్నారు. దీంతో విధిలేక కార్యకర్తలు లోకేష్‌ను ఆశ్రయిస్తున్నారు. జిల్లాల్లో గ్రీవెన్సి నిర్వహించడం లేదనే విషయాన్ని అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి ఈ నెల రెండవ వారంలో పార్టీ నేతలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యేల గత రెండు నెలల నివేదికను పరిశీలించారు. పార్టీ నేతలు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ చూసి ఎమ్మెల్యేలపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. 48 మంది ఎమ్మెల్యేలు పార్టీ పట్ల, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వారికి నోటీసులు జారీ చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. ఈ ఘటనతో ఎమ్మెల్యేల్లో అలజడి మొదలైంది. ఇది సద్దుమణగక ముందే ఈనెల 26న బుధవారం పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో మంత్రి లోకేష్ పార్టీ జోనల్ కో–ఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేల తీరుపై కో–ఆర్డినేటర్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. దీనిపై లోకేష్ సీరియస్‌గా స్పందించారు. అధినేత హెచ్చరించినా ఎమ్మెల్యేలు ఇంకా ఎందుకు స్పందించలేదని ఆయన ఆరా తీసినట్లు తెలుస్తోంది.

గ్రీవెన్స్ నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు జారీ చేయాలని జోనల్ కో–ఆర్డినేటర్లను ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్ లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో–ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు.

క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బారు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో–ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ అంధ్రా కార్యక్రమాలు, క్యా క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు.

**జిల్లా నేతలపై సానుకూల ధృకపథం..**

కడప జిల్లాకు సంబంధించి ఎమ్మెల్యేల పనితీరు మెరుగ్గానే ఉంది. ప్రజాదర్బార్, గ్రీవెన్సీ నిర్వహించడంలో జిల్లా ఎమ్మెల్యేలు ముందున్నారు. కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిలు ఇటీవల ప్రజాదర్బార్, గ్రీవెన్సీ నిర్వహించడంలో పోటీ పడుతున్నారు. నలుగురు ఎమ్మెల్యేలపై పలు కోణాల్లో అధిష్టానం సర్వే నిర్వహించింది. ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉన్నారా?, ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు సంతృప్తిగా ఉన్నారా?, నమ్మకాన్ని పొందగలుగుతున్నారా.. అనే అంశంపై కూడా సర్వేలో ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ఏ మేరకు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు?, పెన్షన్ల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ వంటి వాటిలో పాల్గొంటున్నారా?, నిజమైన లబ్దిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారా?, పార్టీ క్షేత్రస్థాయి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.. కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారా..వంటి అంశాలపై సర్వే చేశారు. ప్రధానంగా గ్రీవెన్సీ నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రధాన్యత ఇస్తున్నారా? అనే అంశంపై మంత్రి లోకేష్ దృష్టి సారించారు.

ఈ సర్వేలో కడప జిల్లాకు సంబంధించిన నలుగురు ఎమ్మెల్యేలు పరవాలేదు అనిపించినప్పటికీ అధిష్టానం తీసుకున్న ప్రామాణికం ప్రకారం ఇరువురు ఎమ్మెల్యేలు మాత్రమే ముందున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. వీరు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గత ఆరునెలలకు ఇప్పటికీ వీరి పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించినట్లు టీడీపీ అధిష్టానం సైతం అంగీకరిస్తోంది. ఇటీవల గ్రీవెన్సీ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు అధిష్టానం గుర్తించింది. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండటంతో పార్టీ వ్యవహారాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యేలందరూ పార్టీ నియోజక వర్గ, మండల, క్లస్టర్ కమిటీలను భర్తీ చేశారు. వారితో పదవీప్రమాణ స్వీకర కార్యక్రమాన్ని పూర్తి చేయించారు. ఈ క్రమంలో కడప జిల్లా ఎమ్మెల్యేల పనితీరుపై అధిష్టానం పెద్దలు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సానుకూల ధృక్పధంతోనే ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

## అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

పారిశుద్ధ్య చర్యలు, ఆర్.టి.జి.ఎస్, సంక్షేమ శాఖ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు, తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జేసీ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సంబందిత శాఖల అధికారులు ఆయా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా సేవలను మెరుగుపరచాలన్నారు. ఈ విషయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుల అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ ప్రకాశం రెడ్డిని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి ఆయన వద్ద నుండి . రూ. 1,62,83,000 నగదు జమ చేయించుకున్నారని తెలిపారు. ఈ కేసులో నిందితులు చిక్క రాజు మధు, ఆదిత్య మనోహర్, అర్జున్, రోషన్ ఉల్లాస్, సురేష్, హరీష్, శ్రీనివాసులను గురువారం పోలీసులు తలుపుల క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో మరికొందరిని పట్టుకోవాల్సి ఉందని తెలిపారు. కేసును త్వరితగతిన పూర్తి చేసిన పులివెందుల డిఎస్పి మురళి, సీఐ సీతారామిరెడ్డి, ఎస్సై సుభహాన్, సైబర్ క్రైమ్ సీఐ మధుసూదన్ రెడ్డి ని అభినందించారు. డిజిటల్ అరెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పోలీసులు డిజిటల్ అరెస్టులు ఎప్పుడు చేయరని ప్రజలు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.


**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన**

**కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.**

1) 132 KVSS Lingala
High skilled : Diploma in Electrical Engineering, Roster: OC.
2) 132 KVSS Balapanur
High Skilled : Diploma in Electrical Engineering Roster: OC (PH(W)(VH)
3) 132 KVSS BCL
SKILLED : ITI Electrical Roster: Bc-E (W)

**నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )**
**2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును**
**3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును**
**4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును**
**5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును .**
**6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను .**
**7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్,** SN Constructions, D.No: 38/172-3-124 pratap co-operative colony,Buddayapalli, kadapa 516002.
**10-12-2025 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు.**
**ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.**

**మేనేజింగ్ డైరెక్టర్,**
**SN Constructions, Kadapa**

# ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్త గంగిరెడ్డి పల్లి గ్రామంలో డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు నైట్ బ్లడ్ సర్వే నిర్వహించడం జరిగింది దోమల ద్వారా వచ్చు ఫైలేరియా, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కొఱకు రక్త పూత నమూనాలను సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామ ప్రతాప్ ఎమ్ పి హెచ్ ఓ, రవీంద్ర నాథ్, వెంకట సుబ్బమ్మ సూపర్ వైజర్స్ వెంకట సుబ్బయ్య, హెల్త్ అసిస్టెంట్ ఫరూక్, తౌఫిక్, శిరీష, మహేశ్వరీ, ఉదయశ్రీ సిహెచ్‌ఓలు శ్రీదేవి, ప్రమీల ఆశాలు పాల్గొన్నారు.

## అల్లాడుపల్లి శ్రీ వీరభద్రస్వామి అన్నదాన కార్యక్రమానికి భారీవిరాళం



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం అల్లాడు పల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానం వారు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకు భక్తులు విరాళాలు సమర్పించారు. బుధవారం సూర్య భరణి, కృష్ణ అను ఎన్ఆర్ఐ పుణ్య దంపతులు స్వామీవారి అన్నధాన కార్యక్రమానికి 2లక్షల 20వేల రూపాయలు విరాళం చెక్కు ఆలయ చైర్మన్ పెరుగు వీరనా రాయణ యాదవ్, ఆలయ అధికారి శంకర్ బాలాజీలకు అందజేశారు. అన్నధాన కార్యక్రమం మహాపుణ్య కార్యమని భక్తులు ఈలాంటి కార్యక్రమానికి ముందుకు రావాలని కృష్ణ దంపతులు కోరారు. అనంతరం విరాళాలు ఇచ్చిన దాతలకు ఆలయ అధికారులు మరియు చైర్మన్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, అందించి సత్కరించినట్లు చైర్మన్ వీరనా రాయణ తెలిపారు.

## విధ్యార్థులు సేవా భావాన్ని పెంపొందించు కోవాలి

### కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విధ్యార్థులు సేవా భావాన్ని పెంపోదించు కోవాలని స్థానిక ఉషా కిరణ్ ఉన్నత పాఠశాల కర స్పాండెంట్ బిఎస్ రమణా రెడ్డి అన్నారు. గురువారం బి ఎస్ రమణారెడ్డి జన్మదినం సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణానికి రూ. 25 వేలు నగదు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త సేకరణ, పేద విద్యార్థులకు ఏపిఆర్జేసి పాలిసెట్ పరిక్షలకు ఉచిత శిక్షణ, కోవిడ్ వంటి విపత్తుల పరిస్థితుల్లో స్నేహిత అమృత హస్తం సేవా సంస్థ అధ్యక్షుడు రా జు, తన టీం సభ్యులు విశేష సేవలు అందిం చేందుకు కృషి చేశారన్నారు. రా జు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విధ్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలని ఉద్భోదించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి సతిమణి విజయ లక్ష్మి, మిత్రుడు గుజ్జుల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీవితం ఎంతో విలువైనది : ప్రిన్సిపాల్




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మన జీవితం మన చేతిలో ఉందని ఎటువంటి ఆకర్షణకు లోను కావద్దని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష అన్నారు, డిసెంబర్ ఒకటవ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు ఆర్ ఆర్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా ఆధ్వర్యంలో కళాశాల నందు ప్రిన్సిపాల్ చేతుల మీదగా ఎయిడ్స్ యొక్క ప్రచార పోస్టర్‌లను విడుదల చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఐ, ఆర్, సి,కోఆర్డినేటర్ పి, వి సుబ్బారెడ్డి విద్యార్థినులు పాల్గొన్నారు.

# కడప పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం

### జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప సబ్ – డివిజన్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. సివిల్ తగాదా క్రిమినల్ కేసుగా మారే అవసమున్న సందర్భంలో చట్ట బద్ధమైన ప్రక్రియను అవలంబించాలని, సంబంధిత అధికారుల సమన్వయంతో సమస్యను పరిరక్షించుకునేలా చూసి శాంతి భద్రతల ను పరిరక్షించాలని సూచించారు.భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల, లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.శక్తి టీముల పనితీరు మెరుగు పరచాలన్నారు. శక్తి టీముల డే బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీసలు, వ్యాపార సముదాయాల వద్ద, రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ సుపీడింగ్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

## ఖాజీపేట తహసిల్దార్ కార్యాలయంలో అనధికార వాహనాల పార్కింగ్



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలంలోని తహసల్దార్ కార్యాలయం కొంత మంది బయటివాళ్ల వాహనాల ఉచిత పార్కింగ్ స్థలంగా మారిపోయింది. పగలు,రాత్రి తమ వాహనాలు అక్కడే నిలిపేసి వెళ్లిపోవడం వల్ల తహసిల్దార్ కార్యాలయనికి వివిధ పనులతో వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణం వ్యక్తిగత వాహనాలకు నిలయమవుతుండటం చూస్తే, ఇది అధికారుల అనుమతితోనే జరుగుతోందా? అన్న అనుమానాలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి.మొత్తం కార్యాలయ వాతావరణాన్నే అవ్యవస్థకరంగా మార్చేస్తున్న ఈ అనధికార పార్కింగ్‌పై సంబంధిత అధికారులు ఇంకా కళ్ళు తెరవకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. తక్షణమే కఠిన చర్యలు తీసుకుని అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేయకుండా ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

## సి.కే.దిన్నె మండలంలో శాస్త్రవేత్తల బృందం పర్యటన




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** సి.కే.దిన్నె మండలం కొలుములపల్లి గ్రామంలోని తమలపాకు తోటలను శాస్త్రవేత్తల బృందం సందర్శించింది. కేవికే ఊటుకూరు ఉద్యాన శాస్త్రవేత్త డా. మానసతో పాటు, డా. వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వెంకటరామన్నగూడెం శాస్త్రవేత్తలు డా. నాగలక్ష్మి, డా. ఆదర్శ, డా. రంగన్న ఈ పర్యటనలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా తమలపాకు రకం 'స్వర్ణ కపూరి' ప్రదర్శనా క్షేత్రాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు, తోటల పరిరక్షణ, సాగు పద్ధతులు, సమర్థవంతమైన తోట యాజమాన్యం, చీడపీడల సమగ్ర నియంత్రణ వంటి అంశాలపై రైతులకు వివరణాత్మక సూచనలు అందించారు. పంట దిగుబడులు పెంపుదలకు శాస్త్రీయ విధానాలను అనుసరించడం అత్యంత కీలకమని సూచిస్తూ, ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు రైతులు ముందుకు రావాలని శాస్త్రవేత్తలు కోరారు.

## జిజిహెచ్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీకి పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్

**కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :** కడప రిమ్స్ ,జిహెచ్ నందు పనిచేస్తున్న సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా కొత్తగా ఈగల్ కంపెనీ చూస్తున్నారని తెలిపారు. సెక్యూరిటీ కి వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక కొత్త ఎం ఓ యు ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా కట్టి ,పెండింగ్లో ఉన్న దాదాపు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నీటిపైన జిల్లా అధికారులకు, జిజిహెచ్ అధికారుల దృష్టికి, తీసుకెళ్తామని తెలిపారు. కనుక మేనేజ్మెంట్ వెంటనే స్పందించి వేతనాలు వేయాలని డిమాండ్ చేశారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏఈఓ హరి శిల్ప




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రారంభించబడింది.కోమనూతల ఆర్బికే పరిధిలోని తాత్రెడ్డి పల్లె గ్రామం, మరియు కే చెర్లోపల్లి గ్రామం లో హరి శిల్ప రైతులతో మాట్లాడుతూ ఏడి ప్రభాకర్ రెడ్డి మరియు ఏవో రమేష్ వారి సహకారాలతో రైతుల వద్దకే వచ్చి రైతులకు అర్థమయ్యేలా వివరించడానికి నవంబర్ 24 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతన్న మీకోసం వారోత్సవాలు జరుగుతున్నాయి. అని ఆమె రైతులకు వివరించారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే రైతులతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమం రైతులకు వ్యవసాయంలో ఎదురవుతున్న సమస్యలను చర్చించడానికి, పరిష్కారాలను కనుగొనడానికి ఒక వేదికను అందిస్తుంది. డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల వద్ద ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించబడతాయి. వీఆర్వో మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రైతన్న మీకోసం అనే కార్యక్రమం ప్రారంభించబడింది. అని ఆయన అన్నారు. రైతుల వద్దకే వచ్చి రైతులకు అర్థమయ్యేలా వివరించడానికి నవంబర్ 24 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలు జరుగుతున్నాయి. ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ వలి భాషా,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసిఆర్‌పిలు హరిత, నాగేంద్రమ్మ, శోభ, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత పై అవగాహన ర్యాలీ

### ఎంపీడీవో వెంకటరమణయ్య




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా లింగ వివక్ష హింస అసమాన తలపై ఎంపీడీవో వెంకటరమణయ్య అవగా హన ర్యాలీ నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో జెండర్ సమానత్వం కోసం ర్యాలీ నిర్వహించారు. ఏ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహిళకు పురుషులతో సమాన హక్కులు ఉండాలని, గృహ హింస, మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో స్త్రీలు కూడా పురుషులతోపాటు సమాన హక్కులు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం జగదీశ్వరి, పంచాయతీ కార్యదర్శి సాగర్, ఐసిడిఎస్ ముద్దనూరు సెక్టార్ సూపర్వైజర్ ఓబులమ్మలతోపాటు సచివాలయ సిబ్బంది డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండలం వెలుగు కార్యాలయంలో జాతీయ సమాచారం లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం వెలుగు ఏపీఎం వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ మహిళలకు లింగ సమానత్వం, మహిళా హక్కులు, సమాజ నిర్మాణంలో వారి పాత్ర ప్రాధాన్యం గురించి వివరించారు. మహిళల శక్తీకరణకు లింగ సమానత్వం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఏపీఎం వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో నిజమైన సమానత్వం సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వై.వీ.యూలో పీజీ పరీక్షలు మొదలు



**వై.వి.యు, పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ తృతీయ సెమిస్టర్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. 450 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా 40 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు సీ.ఈ తెలిపారు. పరీక్షల చీఫ్ సూపరింటిండెంట్ ప్రొఫెసర్ కాత్యాయని మార్గ దర్శకంలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అబ్జర్వర్ డా.కె.మృత్యుంజయ రావు పర్యవేక్షించారు. పరీక్షలు నిర్వహణలో అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ ముని కుమారి, సిబ్బంది, చంద్రమౌళి ఉన్నారు. సిబ్బంది చంద్రమౌళి ఉన్నారు.

## వరి పంటపై అడవి పందుల దాడి



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని సింగరాయపల్లె గ్రామానికి చెందిన వెంబడి భాస్కర్(ఆసాది) వరి పొలం కోతకు వచ్చిన వరి పొలాల్లో అడవి పందులు దాడి చేసి తీవ్రంగా నష్టపరిచాయని రైతు వెంబడి భాస్కర్ తెలిపారు. మండలంలోని సింగరాయ దగ్గర సమీపంలో తాను సాగు చేసిన ఎకరా 1.50 వరి పొలంలో గురువారం రాత్రి అడవి పందులు దాడి చేసి నష్టపరిచాయని తెలిపారు. పంట సాగుకు రూ.50 వేలు ఖర్చు చేశానని, వారం రోజుల్లో కోయాల్సి ఉండగా 50 శాతం పంటను పందులు నాశనం చేశాయని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరారు. రైతులకు అడవి పందులు పడకుండా పొలాలకు సోలార్ సబ్సిడీలో ఇవ్వాలని వారు కోరారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

### డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేషారెడ్డి



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలంలోని మండల వ్యవసాయ శాఖాధికారి ఆధ్వర్యంలో జరుగుతున్న రైతన్న – మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం అల్లాడుపల్లి గ్రామంలో జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అది శేషారెడ్డి మరియు చాపాడు ఎంపీడీఓ వీరకిశోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్వామా పీడీ మాట్లాడుతూ రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తద్వారా నేల ఆరోగ్యమే కాకుండా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందన్నారు , పంట మార్పిడి చేపడుతూ డిమాండ్ ఆధారిత పంటల వైపు మొగ్గు చూపాలని , ఎప్పటికప్పుడు వ్యవసాయంలో నూతన విధానాలు అవలంబిస్తూ రైతులు అభివృద్ధి చెందాలని, విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం ఏపిఏఐఎంఎస్ ఫార్మర్ యాప్ తీసుకురావడం జరిగిందని అందులో పొందుపరిచిన సేవల గురించి వివరించి. వాటి వాడకం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. రానున్న ఐదు సంవత్సరాలలో వ్యవసాయ కార్యచరణ అమలు చేయుటకు ప్రభుత్వ చేపట్టుతున్న ఐదు విధానాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుంచి మద్దతు గురించి వివరించడం జరిగింది. ఎంపీడీఓ వీరకిశోర్ మాట్లాడుతూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం కింద 100% ఉచితంగా పండ్లతోటల పెంపకం పథకాన్ని చిన్న,సన్న కారు రైతులు ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి.విమాత, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీప్రసన్న, రెవెన్యూ అధికారులు రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసమే శక్తి యాప్

### పట్టణ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు గల వెలుగు కార్యాలయం నందు మైదుకూరు మండలంలోని మహిళా సమైక్య సంఘాల లీడర్లతో సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి గురువారం సమావేశం ఏర్పాటు చేసి వారికి మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీసులు చేయబడుతున్న కార్యక్రమాలు మరియు హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ యాండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకున్న మహిళలు అత్యవసర సమయంలో సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం శక్తి యాప్‌ను రూపొందించిందన్నారు. అత్యవసర సమయంలో మహిళలకు శక్తియాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మహిళా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కు కనెక్ట్ అవుతుందన్నారు. అత్యవసర సమయాల్లో, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు మొబైల్‌ను 5సార్లు షేక్ చేస్తే కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందని చెప్పారు. అలర్ట్ వచ్చిన ఐదు నిమిషాల్లో పోలీసులు అక్కడకు చేరుకుని బాధిత మహిళకు సహాయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ విద్యాసాగర్, స్థానిక ఎస్సై సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, పోలీస్ సిబ్బంది మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

# హనుమంతుని అనుగ్రహంతో గ్రామం సుభిక్షం

### పంచముఖ ఆంజనేయ స్వామి ప్రతిష్టా మహొత్సవంలో - వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ

### సాదర స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు

**వీరపనాయునిపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో ని తాటిమాకులపల్లె గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది, ప్రతిష్ట మహొత్సవంలో వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ ఆలయ కమిటీ సభ్యుల ఆత్మీయ ఆహ్వానం మేరకుగురువారం మధ్యాహ్నం ఆలయాన్ని దర్శించారు, గ్రామానికి విచ్చేసిన సత్య సాయినాథ్ శర్మకు కమిటీ సభ్యులు బాణాసంచ పేల్చుతూ సాదర స్వాగతం పలికారు, ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యొక్క విశిష్టమైన రూపం, దైవ శక్తి, భక్తులకు ఆలయానికి గ్రామానికి శుభ ఫలితాలు ఇస్తాయన్నారు గ్రామస్తుల ఐక్యమత్యం విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నిర్మించడం చాలా ప్రశంసనీయమన్నారు, ఇలాంటి దేవాలయాలు సనాతన ధర్మ ప్రచారానికి, యువతలో నైతిక విలువల పెంపుకు దోహద పడతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక బావం పెంపొందితే కక్షలు కార్పణ్యాలు నిర్మూలనై శాంతి సౌభాగ్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు కుంటపల్లె మస్తాన్ రెడ్డి, శివారెడ్డి వెంకటరెడ్డి పాలెం కేశవరెడ్డి శ్రీనివాసులరెడ్డి ,బ్రహ్మానందరెడ్డి వీరప నాయన పల్లెకు చెందిన వైసిపి నాయకులు సరోజమ్మ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు..



## స్త్రీల భద్రతపై విద్యార్థులకు అవగాహన



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని గర్ల్స్ హై స్కూల్ నందు కలసపాడు ఎస్సై తిమోతి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ గర్ల్స్ హైస్కూల్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, స్త్రీ భద్రత, సాయంత్రం ఈవిటీజింగ్, ట్రాఫిక్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వాట్సాప్ ద్వారా బెదిరింపులు, ఫోటో మార్ఫింగ్ వంటి బెదిరింపులు వస్తే అధైర్య పడవలసిన అవసరం లేదని ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. వ్యక్తిత్వ వికాసం,నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం. ఈ సమావేశంలో ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధుడికి మే ఐ హెల్ప్ యు ఆధ్వర్యంలో అంత్యక్రియలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు మల్లెల నారాయణ అనే వృద్ధుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటలక్ష్మమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలల్లో విన్నర్స్ పులివెందుల క్రీడాకారులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ నెల 22 నుండి 25 వరకు చంద్రగిరి, తిరుపతి డిస్ట్రిక్ట్ లో జరిగిన స్టేట్ హాకీ ఛాంపియన్షిప్‌లో కడప జల్లా తరుపున పులివెందుల నుండి బాలుర విభాగంలో C. జగన్ మోహన్, ప్రణయ్ కుమార్ రెడ్డి , హేమంత్, బాలికల విభాగంలో చరిత, కుందన శ్రీ, పి.జెస్సికా విన్నర్‌గా నిలిచారు. అక్కడ జరిగిన పోటీలలో అద్భుతమైన ఆటను కనపరచి జగన్ మోహన్, చరిత నేషనల్స్‌కు ఎంపికయ్యారు. వీళ్లు డిసెంబర్ 22 నుండి 27 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో జరగబోయే నేషనల్ హాకీ పోటీల్లో పాల్గొంటారు. వీరికి కోచింగ్ ఇచ్చిన ఖేలో ఇండియా హాకీ కోచ్ రవి కుమార్‌ను, DSDO షేక్ గౌస్, కడప డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి గారు అభినందించారు.

## నిరుద్యోగ యువత కు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నిరుద్యోగ యువత కు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. గురువారం స్థానిక ప్రొద్దుటూరు డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు ఆ హామీల అమలుకు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదు అన్నారు. అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఒకటి అన్నారు. చదువు కున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారన్నారు. అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్, ఉపాధ్యక్షులు తేజ పాల్గొన్నారు.


## రాయల్ కాపునాడు రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శిగా అంగదాల పవన్ కుమార్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాయల్ కాపునాడు రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శిగా ప్రొద్దుటూరు వాసి అంగదాల పవన్ కుమార్ నియమితులయ్యారు. రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు ఆయనను అధికారికంగా నియమించారని తెలిపారు. తనను రాయల్ రాష్ట్ర కాపునాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుగా నియమించినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయల్ కాపునాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు అంగదాల పవన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను రాయలసీమ జిల్లాల రాయల్ కాపునాడు అధ్యక్షులుగా నియమించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రాయలసీమ బలిజ సంఘ నాయకులు మరియు కులస్తులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. తనకు ఇచ్చిన ఈగొప్ప బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా తనకు ఈబాధ్యతలు అప్పగించడానికి కృషిచేయిన రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, యూత్ అధ్యక్షుడు కావలి కృష్ణతేజ, రాయలసీమ జిల్లాల యూత్ అధ్యక్షుడు రాచనేని మధు, వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు ఆకుల రవికుమార్, నంద్యాల బలిజ సంఘం యూత్ నాయకుడు జగన్ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకుపల్లెలో ఎస్ బి ఐ- నేచర్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన శిబిరం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ బి ఐ- నేచర్ సంస్థ ఆధ్వర్యంలో వెంకుపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య అవగాహన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పిల్లలు, తల్లిదండ్రులు, యువత, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈశిబిరంలో ముఖ్యంగా షుగర్ (మధుమేహం), బీపీ (హైపర్‌టెన్షన్) వంటి జీవనశైలి వ్యాధుల కారణాలు, లక్షణాలు, నివారణా చర్యలు, సమయానికి పరీక్షలు చేయించుకోవడం ఎంత అవసరమో విపులంగా వివరించారు మరియూ సరైన ఆహారపు అలవాట్లు, రోజువారీ శారీరక వ్యాయామం, ఉప్పు, చక్కెర పరిమితి, అధిక బరువు తగ్గించుకోవడం వంటి ఆరోగ్య నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలకు ప్రత్యేకంగావ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, పళ్ళ సంరక్షణ, శుభ్రమైన నీటి ప్రాముఖ్యత, సమయానికి టీకాలు వంటి ఆరోగ్య జాగ్రత్తలపై మార్గదర్శకాలు అందించబడింది. గ్రామ ప్రజలు శిబిరానికి చక్కని స్పందన చూపడం, చర్చల్లో చురుకుగా పాల్గొనడం ప్రశంసనీయమైన విషయం. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ తరుపున కె. బంగారు బాబు, డాక్టర్. కే ఆర్. ప్రభంజన్ ,ఫార్మసిస్ట్ ఎస్. మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్ ఎస్. గౌస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ పి. దీప్తి, వెహికల్ ఆపరేటర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.




## ఆధునిక పద్ధతులు పాటించండి- పెట్టుబడి ఖర్చు తగ్గించండి

### రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కానగూడూరు కృష్ణంపల్లె గ్రామాల్లో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి ఖర్చులు తగ్గించాలని అనవసరమైన ఎరువులు,పురుగు మందులు వాడరాదని అవసరం మేరకు వాడాలని భూసార పరీక్ష చేసి తద్వారా ఎరువులు వాడాలని పురుగులు తెగులు నివారణకు దాని ఉధృతిని బట్టి నివారణ చర్యలు తీసుకోవాలని సాగు దిగుబడి పెంచ సూక్ష్మ పోషకాలు,, నీటి పొదుపు అనగా డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ ద్వారా నీటి అందించడం, సాగులో దిగుబడి పెంచే పద్ధతులకు ప్రభుత్వము నుంచే అందించే పథకాలు అందిపుచ్చుకోవడము రైతుల అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కింద ఏటా 20వేల రూపాయలు జమ చేస్తుందని రైతు కుటుంబానికి అందులో భాగంగా రెండు విడతల్లో 14 వేల రూపాయలు జమ అయిందని 90% సబ్సిడీతో డ్రిప్పు మరియు స్ప్రింగ్ కలర్లు అందిస్తుందని, ప్రభుత్వ మద్దతు ధరతో వరి కొనుగోలు కేంద్రము ఏర్పాటు చేస్తున్నారని, నష్టపోయిన ఉల్లి పంటకు హెక్టర్ కు 50 వేల రూపాయలు చెల్లిస్తున్నారని, ఉద్యానవన పంటలు సాగు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు శోభారాణి,పూర్ణచంద్రరావు మరియు రైతులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో కుక్కల బెడద : పర్యాటకుల్లో భయం

**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప శిల్పారామం పరిసరాల్లో వీధి కుక్కల సంచారం పెరగడంతో పర్యాటకులు భయాందోళనకు గురవుతున్నారు. శిల్పారామం లోపలే కుక్కలు గుంపులుగా తిరుగుతూ అకస్మాత్తుగా అరుస్తుండటంతో కుటుంబ సభ్యులతో వచ్చే సందర్శకులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. సెలవు రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆస్వాదించాలనే ఉద్దేశంతో వచ్చే కుటుంబాలు కూడా కుక్కలు ఎప్పుడు ఎదురుపడతాయో? ఎక్కడ కరిస్తాయో? అనే భయంతో వెనుతిరుగుతున్నట్టుగా తెలుస్తోంది. కుక్కల గోలతో శిల్పారామం అంతటా భయందోళనలు నెలకొంటున్నాయని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటక స్థలం కావడంతో ఇక్కడ కుక్కల సంఖ్య నియంత్రణలో ఉండాలని పలువురు సందర్శకులు సూచిస్తున్నారు. కుక్కల బెడదపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి, శిల్పారామాన్ని కుక్కల సంచారం నుండి పూర్తిగా విముక్తం చేసి పర్యాటకుల భద్రతను కాపాడాలంటూ పర్యాటకులు కోరుతున్నారు.




## అరటి రైతులపై జగన్ మొసలి కన్నీరు : పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ఎమ్మెల్యే జగన్‌అరటి రైతుల కష్టాలపై చూపుతున్న ప్రేమ అంతా కపటం, మొసలి కన్నీరు మాత్రమేనని, ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా ఈ ప్రాంత రైతులను పట్టించుకోలేదని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ మరియు సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి లు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రోజు ఉదయం, ఇద్దరు చైర్మన్లు పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పలు అరటి తోటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో జగన్ మోహన్ రెడ్డిపై విమర్శల దాడి చేశారు. పులివెందుల రైతులే చెబుతున్నారు జగన్ మాటలన్నీ అబద్ధాలే' అని గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ"పులివెందుల ప్రాంతంలో వేలాది మంది రైతులు అరటి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు ధరలు లేక, పంట నష్టపోయి కుమిలిపోతున్నా, అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఒక్క రోజు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు. ఇవాళ అధికారం పోయిన తర్వాత, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఆయన అరటి రైతుల వద్దకు వస్తున్నారు. ఆయన చెబుతున్న అరటి ధరలు, హామీలన్నీ నిస్సందేహంగా అబద్ధాలే అని ఈ పులివెందుల ప్రాంత రైతులే ముక్తకంఠంతో అంటున్నారు. రైతులను ఇంత దారుణంగా మోసం చేసిన నాయకుడు చరిత్రలో లేరు. రైతులను పావుగా వాడుకుంటున్నారు: సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి మాట్లాడుతూ: "అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజూ రైతుల పట్ల ప్రేమ చూపించని జగన్ గ, ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఆయనకు రైతుల కష్టం కంటే, తన రాజకీయ లబ్ధి మాత్రమే ముఖ్యం. అందుకోసమే ఈ ప్రాంత రైతులను కేవలం రాజకీయ పావుగా వాడుకుంటున్నారు. అరటి తోటలను పరిశీలించినప్పుడు రైతులు పడ్డ కష్టాన్ని, నష్టాన్ని చూసి మా మనసు కలచిపోయింది. ఐదేళ్ల అధికారంలో ఉండి అరటి కొనుగోలుకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం ఆయన నిర్లక్ష్యానికి, కపట ప్రేమకు నిదర్శనం. ఎన్నికల ముందు అరటి ధరలు, కొనుగోలుపై ఆయన చెప్పిన అన్నీ అబద్ధాలేనని నేడు స్పష్టమైంది. రైతులను ఇకనైనా తప్పుదోవ పట్టించడం మానుకోవాలి," అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రాంత రైతులు జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయారని, ఆయన ప్రకటనలు ఇకపై నమ్మే స్థితిలో లేరని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు



# పెండింగ్ లో ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహ మెస్ బిల్లులను విడుదల చేయాలి



**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థుల మెస్ బకాయిలు నేటికీ విడుదల కాకపోవడం తో విద్యార్థుల మెనూ దారి తప్పుతుందని ఈ నేపథ్యంలో పౌష్టికాహారం పెట్టాలని చెబుతున్న ప్రభుత్వం ఇప్పటికే నెలల బకాయిలు ఉండటంతో ఏ విధంగా పెడతారని కడప జిల్లా డి బి సి డబ్ల్యూ ఓ అంజలా గారికి అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి బీసీ సంక్షేమ వసితి గృహ విద్యార్థుల మేస్ బకాయిలు నేటికీ నెలలు గడుస్తున్నా ఇప్పటికీ విడుదల చేయకపోవడం వెనుక ఉన్న అంతరాయం ఏమిటి అని బడ్జెట్ లేదనా లేక ఉన్న బడ్జెట్ను విలాసాలకు దారి మళ్ళిస్తున్నారా అని వారన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పౌష్టికాహారం ఇస్తున్నాము అని 53 రూపాయలలో బ్రహ్మండమైనటువంటి పౌష్టికాహారం అందజేస్తామని చెబుతున్నారు అయితే ఇప్పటికీ మిస్ బకాయిలు రాకపోవడంతో పౌష్టికాహారం అటకెక్కింది మెనూ దారి మళ్లిందని వారన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మెస్ బిల్లులు కాస్మో టిక్ లు విడుదల చేయకపోతే అఖిల భారత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రసాద్ కుమార్ లు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పాదయాత్రకు ఘన స్వాగతం



**లింగాల, మేజర్‌న్యూస్:** తెలంగాణాలోని జోగులాంబ శక్తిపీఠం నుంచి అమ్మవారి ఆశీస్సులతో మొదలైన ఇద్దరు అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర గురువారం లింగాల మండలం రామట్లపల్లె గ్రామానికి చేరుకుంది. అంబకపల్లె అవులస్వామీ బృందం శబరిమల మహా పాదయాత్ర చేపట్టింది. రామట్లపల్లె వైఎస్ఆర్సిపి సర్పంచ్ ఇరికిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి అయ్యప్పల మహా ప్రాదయాత్ర గురుస్వామినీ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహా పాదయాత్ర స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు. నెల రోజుల కు పైగా అత్యంత భక్తి శ్రద్ధలతో సాగే మహా పాదయాత్రలో ఉన్న గురుస్వాముల నుంచి వైఎస్ఆర్సిపి సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామట్లపల్లె గ్రామ అయ్యప్ప బృందం పాల్గొనారు

# విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

## కరస్పాండెంట్ రమణారెడ్డి పుట్టినరోజు భవన నిర్మాణం కొరకు 25 వేలు విరాళం



**పులివెందుల మేజర్‌న్యూస్:** విద్యార్థులు బాగా చదువుకుని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత సమాజంలోని ఆపన్నులకు సహాయం చేయాలని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని పులివెందులకు చెందిన స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు మొమ్మెల రాజు గారికి స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణం కొరకై 25వేల రూపాయల విరాళాన్ని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అందించారు. రక్తం అవసరమైన వారికి రక్తాన్ని సేకరించడంలోనూ, పేద విద్యార్థులకు ఏపీఆర్జేసీ పాలిసెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం, కోవిడ్ లాంటి విపత్తుల వేళ తన టీం సహాయంతో సేవలందించడంలోనూ రాజు బృందం విశేష కృషి చేశారని రమణారెడ్డి అన్నారు.రాజు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలని ఉద్బోధించారు. రాజును దుశ్శాలువ తో సత్కరించారు. కార్యక్రమంలో రమణారెడ్డి సతీమణి విజయలక్ష్మి, మిత్రులు గుజ్జుల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందము, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందులలో ముగిసిన మాజీ సీఎం జగన్ పర్యటన



**పులివెందుల మేజర్‌న్యూస్:** వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పులివెందుల పర్యటన ముగిసింది. మూడు రోజుల పాటు సొంత నియోజకవర్గంలో ప్రజాదర్బార్ నిర్వహించడంతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైఎస్సార్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, శ్రేణులను కలిశారు. కార్యకర్తలు, అభిమానులను కలవడంతో పాటు వాళ్ళ నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. అందరూ ధైర్యంగా ముందుకెళ్ళాలని సూచించారు. పార్టీ నాయకులు, క్యాడర్ ఎవరూ అధైర్య పడవద్దని, రాబోయే రోజులు మనవేనని, అందరూ ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. ఈ మూడు రోజులు పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. వైయస్ జగన్‌ను కలిసేందుకు కార్యకర్తలు, ప్రజలు క్యాంప్ కార్యాలయానికి క్యూ కట్టారు. మూడో రోజు బయలుదేరే ముందు తనకోసం వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.

# రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

## ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చుతున్న ముఖ్యమంత్రి టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రైతన్నలకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మాలేపాడు, పాత గోపులాపురం, కొత్త గోపులాపురం గ్రామాలలో రైతన్న మీకోసం రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా చిరుధాన్యాలను సాగు చేసుకోవాలని తెలిపారు. సాగుకు అనుగుణంగా నూతన టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకొని పంటలలో అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు చెప్పిన మాటలు అన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూటికి నూరు శాతం అమలు చేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రైతులకు పెద్దపీట వేసే కార్యక్రమం అన్నదాత సుఖీభవ ,పీఎం కిసాన్ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి ఆర్థిక సహాయం కూటమి ప్రభుత్వం రైతన్న కళ్ళలో ఆనందం చూడాలని దేశానికి రైతే రాజు అని కూటమి ప్రభుత్వం రైతులను ఎప్పుడు ఎల్లవేళలా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి ఇన్చార్జ్ తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో వెంకటరమణయ్య, మండల వ్యవసాయ అధికారిని సుజనకుమారి,మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి, వ్యవసాయ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సాగులో మెళకువలు పాటించాలి : వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ సహకారాన్ని అందిపుచ్చుకుని.. సాగు విధానాల్లో మెళకువలు పాటిస్తేనే.. రైతులు వ్యవసాయంలో ఫలిస్తారని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. 4వ రోజు గురువారం జిల్లాలోని వేముల మండలం వి.కొత్తపల్లె గ్రామంలో రైతుల ఇంటి వెళ్లి రైతు సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను ఆయాన రైతులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా 4వ రోజు వరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,46,471 మంది రైతు కుటుంబాలను సందర్శించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాల పంపిణీ తదితర అంశాలతో పాటు.. ప్రస్తుత రబీ సీజన్లో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై రైతులతో చర్చించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మసేద్య, పశుసంవర్ధక శాఖ, డ్వామా, అనుబంధ శాఖల అధికారులు, గ్రామస్థాయి అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరు సరికాదు

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు విమర్శ

**ప్రొద్దుటూర, మేజర్‌న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు విమర్శించారు. గురువారం సాయంత్రం ప్రొద్దుటూరులోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిందని, ఆ హామీలు నిజమని నమ్మి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నదని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించకుండా వేధింపులకు గురిచేసిందని, రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగులను దగా చేసిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అని పేర్కొంటూనే గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం సైతం నడుస్తున్నదని ఆరోపించారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు దాటినా కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న హామీని కూటమి పెద్దలు మరిచినట్లున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డిఏలు చెల్లించాల్సి ఉండగా కేవలం ఒక డిఏ చెల్లింపుతో సరిపెట్టడం తగదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవీంద్రుడు, ప్రొద్దుటూరు పట్టణఅధ్యక్షుడు గంగాధర్, ప్రొద్దుటూరు రూరల్ అధ్యక్షుడు ఎస్.ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.



# టిడిపి నాయకుడు వెంకటేశ్వర్లు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ కి చెందిన టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతూ కడపలోని వేదాంత హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కే. విజయమ్మ మరియు రోడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు గురువారం వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను వివరాలడిగి మెరుగైన చికిత్సను అందించాలని వారు కోరారు. మా మామ అంటే కేవీ సుబ్బారెడ్డి టిడిపి నాయకులు పరామర్శించారు.

# ఉనికిని కోల్పోతున్న కాడెద్దులు..!



**మైలవరం, మేజర్‌న్యూస్:** ఒకప్పుడు దుక్కి దున్నాలన్నా, విత్తు వేయాలన్నా పండించిన పంట ఇంటికి చేరాలన్నా కాడెద్దుల్ను ఎడ్లబండి కావాల్సిందే్న వ్యసాయంలో వాటి పాత్ర చాలా కీలకంగా ఉండేద్ని ఇప్పుడు యాంత్రీకరణ నేపథ్యంలో ట్రాక్టర్లు ఇతర పరికరాలు అందుబాటులోకి వచ్చేశాయి. ఈ క్ర మంలో ఎండ్లబండి జాడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇంకా కాడెద్దులు అనేవి చూద్దామన్నా కానరాని పరిస్థితి ఏర్పడుతోంద్ని కొన్ని గ్రామాల్లో ఒకటి రెండు కనిపిస్తూ నాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నాయి. ఇక పశువుల్లో సైతం సీమ జాతి ఆవులు రాజ్యమేలుతుండతో కోడెగిత్తలు కనుమరుగవుతున్నాయి. ఇత రులు జోడెద్దులను ఎవరైనా కొనుగోలు చేయాలన్నా ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి. గంతలో రైతుకు వెన్నుదన్నుగా నిలిచిన ఎడ్లు బండ్లు నేడు ఉనికిని కోల్పోతున్నాయి.

# మంత్రి పిఏ సతీష్‌ను కఠినంగా శిక్షించాలి
# వైకాపా నాయకులు లోగిడి జయన్న



కడప టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మహిళా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వద్ద పీఏ గా పని చేస్తున్న సతీష్ ను కఠినంగా శిక్షించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యోగిడి జయన్న డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భర్త లేని ఆదరణలేని ఒంటరి మహిళను లైంగికంగా ,ఆర్థికంగా సామాజికంగా, ఉద్యోగ పరంగా వేధింపులకు గురి చేస్తున్న మంత్రి అనధికార పిఏ సతీష్ కీచకపర్వం విస్మయాన్ని కలిగిస్తుంది. భర్త చనిపోయి, గుండె జబ్బు ఉన్నటువంటి బిడ్డతో నివసిస్తున్న అటువంటి మహిళను లైంగికంగా వేధిస్తున్న పిఏ సతీష్ ప్రవర్తన పట్ల సదర్ మహిళా పోలీసులని నాయకులని మహిళా మంత్రిని సంప్రదించిన న్యాయం జరగలేదు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేషీకి ఫోన్ ద్వారా సంప్రదించి తనకు జరిగిన అన్యాయాన్ని కన్నీటి పర్యంతమవుతూ తెలియజేయడం జరిగింది. వీరమాతలు, నా ఆడపడుచులకు అన్యాయం జరగనివ్వను అని మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ఈ బాధితురాలికి న్యాయం చేయుటకు తనకు డిప్యూటీ సీఎం పదవి సరిపోదా? వారు ఇప్పుడు ఏమయ్యారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్ర ప్రదేశ్ లో మహిళల పైన ఎలాంటి దాడులు జరిగినా దాడి చేసిన వారిని ఎన్కౌంటర్ చేస్తామని ప్రగల్బాలు పలికి మహిళా ఓట్లను దండుకున్న ముఖ్యమంత్రి ఈ విషయం పట్ల స్పందించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు

# అనాథల ఆకలి తీర్చడం అందరి బాధ్యత



**కడప టౌన్,మేజర్ న్యూస్:** కొండూరు పిచ్చమ్మ వెంకటరాజు స్మారక సంస్థ ఆధ్వర్యంలో గురువా రం కడప నగరానికి చెందిన ప్రేమా లయం లో నిరాశ్రయులకు మధ్యా హ్నం భోజనం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమ య్య అధ్యక్షులు లయన్ డా. ఆర్. రంగనాథ రెడ్డి మాట్లాడుతూ సంస్థ అధ్యక్షులు కొండూరు జనార్దన రాజు తన తల్లిదండ్రులైన కొండూరు పిచ్చమ్మ వెంకటరాజుల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం అభినంద నీయమన్నారు. ప్రతి ఒక్కరూ అభాగ్యులను, అన్నార్తులను ఆదుకోవాలని అన్నారు. కార్య క్రమంలో జనార్దన రాజు సోదరి అచ్చమ్మ, సుబ్బరామ రాజు, కొండూరు చంద్రకళ కుటుంబ సభ్యులు శశాంక రాజు, ప్రియాంక, ఎస్.ఎండి. బాషా, పర్యాటక ఫోటోగ్రాఫర్ గొబ్బూరి కోటేశ్వర రావు, నిర్వాహకులు శ్రీనివాసు లరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపాలిటీ కార్యాలయం నందు బడ్జెట్ సమావేశం



**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 10:30 గం.లకు బడ్జెట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ వార్డు సభ్యులు సంబంధిత అధికారులుప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన కోరారు.

# నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో థాంక్స్ గివింగ్ డే కార్యక్రమం





**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాల లో ఈ కిడ్జ్ విభాగం నందు"థాంక్స్ గివింగ్ దేకార్యక్రమాన్ని గురువారం అద్భుతంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అనాథ శరణాలయానికి తీసుకెళ్లి విద్యార్థుల చేత వృద్ధులకు పండ్లు, బిస్కెట్స్, దుప్పట్లు మరియు బట్టలు విద్యార్థుల చేత అందజేయించారు. పాఠశాలలో కూడా ఆయాలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ఏజీయం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన వారిలో సేవాగుణం అలబడుతుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులు చిన్నప్పటినుండే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కృతజ్ఞత కలిగి ఉండడం, సేవాభావాన్ని నేర్చుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీయం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ, కోఆర్డినేటర్స్ వినోద్, ఇందిర, స్వాతి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి,పావని, రాజేశ్వరి, భారతి, ఏవో శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రస్టుకు సంబంధించిన ఆస్తులను కాపాడాలి అఖిలపక్ష నాయకుల డిమాండ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ ట్రస్ట్ కు సంబంధించిన ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. ట్రస్టుకు సంబంధించిన ప్రాపర్టీ సీరియల్ నెంబర్ 2 కడప,కడప టౌన్ నాగరాజు పేట సర్వేనెంబర్ 5లో ఒక ఎకరం ఆరు సెంట్లు భూమి ఉందన్నారు. సర్వే నెంబర్ 6/1 లో 14 సెంట్లు మొత్తం కలిపి ఒక ఎకరం 20 సెంట్లు భూమి కలదని, అయితే ఈ భూమిని అమ్మాయిలకు సంబంధించిన పాఠశాలలకు గాని, సామాజిక సేవ కోసం ఉపయోగించాలని ఉన్నప్పటికీ అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు పార్టీ అండదండలు తీసుకుని కాంప్లెక్స్ నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. ట్రస్టుకు సంబంధించిన దాతలు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని బైలాలో తీర్మానం చేసినప్పటికీ కడప నగరంలోని అధికార పార్టీ నాయకులు మాత్రం బైలా తీర్మానాలను మార్చేసి తమ యొక్క స్వార్ధ లాభ ప్రయోజనాల కోసం ట్రస్ట్ భూములను వాడుకోవడం సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్ర సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**మైలవరం, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమికి రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జమ్మలమడుగు టిడిపి ఇన్‌చార్జ్ భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని దేశానికి రైతే రాజు కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం వేపరాల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సుమారు 50 లక్షల డ్రైనేజ్ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ నాయకులు, వ్యవసాయ అధికారులు సచివాలయ సిబ్బంది, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
# టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**పెద్దముడియం, మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చదిపిరాల్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు నేడు ఆయన మండలంలోని బెడుదురు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ప్రతి రైతు తప్పకుండా పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ నుంచి అందే ప్రయోజనాలు సద్వినియోగమవుతాయన్నారు కార్యక్రమంలో మండల ఎన్ డి ఏ కూటమి ఇన్చార్జి శివ నారాయణ రెడ్డి అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు

# వేగవంతంగా ఎలక్టోరల్ రోల్స్

## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని జేసీ అదితి సింగ్ రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.. ఎన్నికలకు సంబంధించి ఈఆర్‌ఓలు, బీఎల్‌ఓల నియామకం, బిఎల్‌ఓ ఐడి కార్డుల పంపిణీ, కొత్త పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ అదితి సింగ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారితో జిల్లా వివరాలు తెలియజేస్తూ.. జిల్లాలో గురువారం ఒక్కరోజు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బిఎల్వోలు, బిఎల్‌ఓ సూపర్వైజర్లకు "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రకారం ఓటరు మ్యాపింగ్ చేయడంపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ఐఆర్-2025 ప్రకారం జిల్లాలోని 16,48,315 మంది ఓటర్లను మ్యాపింగ్ చేసే ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 3,34,154 మంది ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. బిఎల్‌ఓ ఐడి కార్డుల ప్రింటింగ్, పంపిణీకి సంబంధించి జిల్లాలో మొత్తం 1963 బిఎల్‌ఓల వివరాలను ఇప్పటికే అప్డేట్ చేసి విధులను కూడా కేటాయించి 1874 మంది కార్డుల పంపిణీ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పులకు సంబంధించి ఫ్రొఫార్మా 6, 7, 8 ల ప్రకారం అందిన మొత్తం 32,382 అభ్యంతరాలలో 24,716 క్లియర్ చేచి, 6,920 తిరస్కరించగా 174 వివిధ కారణాల వల్ల పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రొద్దుటూరు ఈఆర్‌ఓ మార్పునకు సంబంధించిన ప్రతిపాదనను పంపించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1963 పోలింగ్ స్టేషన్లు ఉండగా.. రేషనలైజేషన్ తర్వాత 2121 పోలింగ్ కేంద్రాల పెంపుదలకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి కొత్తగా 158 అదనపు పోలింగ్ కేంద్రాలకు 120 మంది బిఎల్‌ఓల నియామకం కోసం కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు, ఎన్నికల సంబందిత అధికారులు తదితరులు హాజరయ్యారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి లక్ష్యార్చన

### దంపతులచే కలశపూజ

### అయ్యప్ప మాలధారులచే అయ్యప్ప లక్షార్చన కార్యక్రమం

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్

పట్టణ పరిధిలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులచే అయ్యప్ప స్వామి లక్ష్యార్చన మహోత్సవ పూజా కార్యక్రమాన్ని గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి విశేష పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి శోభాయమానంగా అలంకరించారు. గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా తయారు చేసిన అంబులంపై ఆసీనులను చేశారు. శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మూలవిరాట్ కు భస్మాభిషేకం గంధాభిషేకం గో క్షీరాభిషేకం పంచామృత అభిషేకం నయాభిషేకములను గురు స్వాములు గుడిపాటి నరసింహులు, ఈశ్వరయ్య, పెద్దిరెడ్డి లో ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దంపతుల అష్టలక్ష్మి కలిశాల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 108 మంది అయ్యప్ప మాలదారులు లక్ష్యార్చన పూజా కార్యక్రమాని భక్తిశ్రద్ధలతో చేశారు.

**ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం**

అయ్యప్ప స్వామి మహా పడిపూజా నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప.... శరణం అయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఎర్రగుంట్ల మారుమోగింది. పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం భజన



పాటలు భక్తి గీతాలను ఆలపించారు.

**అయ్యప్ప దీక్ష మతసామరస్యానికి ప్రతీక**

అయ్యప్ప దీక్ష మతసామరస్యానికి ప్రతీక కులం మతం చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్ధమని గురు గురుస్వాములు గుడిపాటి నరసింహులు, ఈశ్వరయ్య పెద్దిరెడ్డిలు అయ్యప్ప మాల ధరించిన భక్తులకు సూచించారు. అయ్యప్ప మాల ధరించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురాలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవడుతుందని అన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు నాగిరెడ్డి, మోహన్ రెడ్డిలు అయ్యప్ప మాలదారులకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో మాలాధారణ వేసిన అయ్యప్ప స్వాములకు భక్తులకు వేలాదిమంది గ్రామ ప్రజలకు అన్నదానం (భిక్ష) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలాధారణ వేసిన అయ్యప్ప భక్తులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేముల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం : ఎంపీపీ చల్లా గంగా దేవి

### జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి

### ప్రజల అవసరాలకోసం లింక్ రోడ్ లను మరమ్మతులు చేయండి

**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం ను ప్రతి ఒక్కరూ ఆదర్శ మండలంగా తీర్చి దిద్దటనికి సహకరించాలని ,ప్రజల ఆశయాల కు అనుగుణంగా పని చేద్దాం అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ అధ్యక్షతన,మండల సర్వస భ్య సమావేశంను ఇంచార్జి ఎంపిడిఓ రంగయ్య, అధ్వర్యంలో నిర్వహిం చారు. జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ,మండల సర్వ సభ్య సమావేశం లో మాట్లాడుతూ, మండలంలో అన్నీ పంచాయతీ లలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,అలాగే గ్రామాలలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలని అలాగే, అదికారులు తప్పకుండా సమయ పాలన పాటించాలని తెలిపారు.ఎంపీపీ జడ్పీటీసీ నిధుల ద్వారా బోరుబావులు ద్వారా మంచి నీరు అందిస్తున్నామని, పలు గ్రామాలలో అండర్ డ్రైనేజీ పనులను ఎంపీ నిధులు జడ్పీటీసీ నిధులతో చేపట్టామన్నారు. ముఖ్యంగా గ్రామాలలో విద్యుద్దీపాలు పై, పారిశుధ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు, అంతేకాకుండా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలన్నారు, గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని వైద్యాధికారులు తెలిపారు. మండలంలో ఏదైనా చిన్న చిన్న పెండింగ్ పనులు ఉంటే సర్పంచ్ నిధులు




నుంచి పూర్తి చేయాలని లింక్‌రోడ్లకు ఇరువైపుల కంపచేట్లను తొలగించాలని తెలిపారు,అలాగే మండలం లో ఎంపీపీ నిధుల ద్వారా విది దీపాలు మంజూరు చేస్తాం అని అన్నారు.ప్రజల అవసరాలకోసం లింక్ రోడ్ లను ఎంపీపీ,సర్పంచ్ నిధులతో తక్షణం మరమ్మతులు చేయాలని అన్నారు.అంగన్వాడి లలో,పాఠశాలల్లో పిల్లలకు ఆరోగ్యకరం అయిన భోజనాన్ని అందించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో వీరితోపాటు, వైస్ ఎంపీపీలు లీలావతి,నరసింహ రెడ్డి,ఎంపీటీసీలు మరకా మల్ రెడ్డి, బాబ్జాన్,లక్ష్మి దేవి,రామచంద్ర రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మండి మాఫీరా,డాక్టర్ శరణ్య ,ఏపియం ఆంజనేయులు,సర్పంచ్ లు , నాగేళ్ళ పార్వతమ్మ,చెన్నారెడ్డి,నాగప్ప,నిర్మల,అర్జున,అదికారులు ఉమామహేశ్వరి, ఏ ఈ అబ్దుల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి, యం ఈ ఓ రఫిక్,అరుణ్ కుమార్, నిత్యా,అదికారులు ఉన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమృత కలశం అందజేత..!




**బి కోడూర్, మేజర్‌న్యూస్:** బద్వేల్ వాసవి క్లబ్ వనిత క్లబ్. ఆధ్వర్యంలో. గురువారం నిరుపేదలైన ఆర్యవైశ్యులకు అమృత కలశం ద్వారానిత్య అవసర సరుకులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి. వాసవి క్లబ్ అధ్యక్షులు. అనుముల శెట్టి సిద్దయ్య. సెక్రెటరీ బచ్చు సందీప్. ట్రెజరర్ బైసాని సుమంత్. వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి. సెక్రెటరీ తులసి వసుంధర. ట్రెజరర్ ఉరిమి పద్మావతి. ముఖ్య అతిథులు. ఐసి ఆఫీసర్.కొండపల్లి సుభాష్ కుమార్. సరస్వతి పథక ఇంచార్జ చాటుకొండ వెంకటసుబ్బయ్య. జోనల్ చైర్మన్ భార్గవ్. పాల్గొనడం జరిగినది. వచ్చిన ప్రతి ఒక్కరికి బద్వేల్ వాసవి క్లబ్ వనితా క్లబ్ ధన్యవాదములు తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బాలశివయోగి మహారాజ్ డిగ్రీ కళాశాల వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఇందిరమ్మ కాలనీకి చెందిన పూసల సుబ్బయ్య కుమారుడు పూసల వెంకటరమణ (63) గురువారం తెల్లవారుజామున సమీపంలోని ఆంజనేయస్వామి గుడికి సైకిల్ మీద వెళుతూ ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంకటరమణకు భార్య రవణమ్మ ఇద్దరు కుమారులు కలుగగా చిన్న కుమారుడు రెండు సంవత్సరముల క్రితం థైరాయిడ్ వ్యాధితో మరణించడం జరిగింది. వెంకటరమణ గత 25 సంవత్సరముల కిందట పుల్లారెడ్డిపేట గ్రామము నుండి బ్రతుకుదేరువు కోసం వచ్చి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. మైదుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రమణారెడ్డి ఆదేశాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ బాదుల్లా కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతుల వ్యవసాయ అభివృద్ధి కోసం నీటినందిస్తాం

### బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి



**కాశినాయన మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని తెలుగంగ కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నిరంధించి, వ్యవసాయ భూముల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని బద్వేల్ వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ,బసిరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన గంగనపల్లె దగ్గర ఉన్న తెలుగు గంగ కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీళ్లు అందించడం కోసం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు, 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రబీ సీజన్లో , రైతులు వరి ,మొక్కజొన్న, సొద్ద, పంటలు వేసుకొని , ఆర్థికంగా బలోపేతం కావాలని, అన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌ను పలువురు నేతలు పరామర్శ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను పలువురు నేతలు పరామర్శించారు. గురువారం ఎంపీ రమేష్ నాయుడు తల్లి చింతకుంట రత్నమ్మ అంత్యక్రియలు మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామంలో నిర్వహించారు. ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పలువురు పోట్ల తృప్తి గ్రామానికి వచ్చి సంతాపం తెలియజేశారు. వీరిలో మంత్రి కొల్లు రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేవీపీ రామచంద్రరావు, వల్లభనేని వంశీలో అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించారు. పెన్నా నది సమీపంలో స్మశాన వాటికలో రత్నమ్మ పార్థివ దహన సంస్కారాలు నిర్వహించారు.

## కార్పొరేషన్ చైర్మన్ విఎస్ ముక్తియార్‌ను కలిసిన మండల టిడిపి నాయకులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర షేక్ డేవలప్మెంట్ కార్పొరేషన్ చేర్మెన్ గా నియమితులైన టిడిపి సీనియర్ మైనార్టీ నాయకులు వి. యస్. ముక్తియార్‌ను దువ్వూరు మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం ప్రొద్దుటూరు పట్టణంలోని ముక్తియార్ స్వగృహంలో మైదుకురు నియోజవర్గ టీడీపీ మైనార్టీ నాయకులు ఇచ్చుకత్తుల మాబువల్లీ అధ్యర్యంలో ముక్తియార్ ను కలిసిన వారిలో మైదుకూరు మార్కెట్ కమిటీ యార్డు డైరక్టర్ జేస్తాది ఆశీర్వాదం, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు తోట శేషయ్య రాయల్, మాజీ పీహెచ్చీ చైర్మన్ అందె శ్రీనివాస రాయల్, దువ్వూరు సహకార సొసైటీ డైరెక్టర్ బోధనపు శివ కుమార్‌లు ముక్తియార్‌ను కలిసి అభినందించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కానగుడురు గ్రామం మైనార్టీ నాయ కులు కోట్లబాషా, కోట్ల దస్తగిరి, కోట్ల మహబూబ్ బాషా, కోట్లపీర , పో న్నూర్ సాహెబ్, గౌస్ పీర్, ఖాదర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో వరి పంట ఉత్పత్తి సాంకేతికాలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం, సంగటి తిమ్మయ్యపల్లె గ్రామంలో రీలయన్స్ ఫౌండేషన్ సహకారంతో డాక్టర్ ఎన్. కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో పొలాలలో వరి పంట ఉత్పత్తి సాంకేతికాలు పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా పప్పుదినుసుల పంటల్లో జిగురు అట్టలు వినియోగం పై సమూహ చర్చను కూడా చేపట్టారు. గ్రామం లోని రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని నూతన సాంకేతికా లపై అవగాహన పొందారు. అలాగే ఎస్సీ - ఎస్పీ ప్రాజెక్ట్ లో భాగంగా రైతులకు వైయంయల్ -146 నువ్వుల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.

# చలికాలం జరభద్రం

## శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశం
## వెచ్చదనం పెంచే దుస్తులు వాడాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రోజురోజుకీ చలి తీవ్రత పెరుగుతున్నది. పగటిపూట సాధారణ ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో రాత్రి అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయితే, చలి నుంచి రక్షణ పొందేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎ లాంటి పండ్లు తినాలి, ఏ సమయంలో ఏ ఆ హారం తీసుకోవాలి అనే అంశాలను వివరిస్తున్నారు. అలాగే, చర్మరక్షణ కోసం సన్ స్క్రీన్ లోషన్లతోపాటు ఇంట్లోనే పాటించగలిగే చిన్న చిన్న చిట్కాలను చెబుతున్నారు. ప్రధానంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధు లు ప్రజలుతున్న నేపథ్యంలో ఎవరూ భ యాందోళనకు గురికాకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అంటున్నారు. చలి పెరిగినప్పుడు గాలిలో వైరస్ వ్యాప్తి అధికంగా ఉంటుందని, రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారు త్వరగా వ్యాధుల బారిన ప డే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు జా గ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. డిసెంబర్, జనవరిలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జాగ్రత్తగా వుండి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

**నిర్లక్ష్యం వద్దు..**

ఆస్తమా, నిమోనియా, గుండె వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని వై ద్యులు సూచిస్తున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా.. చల్లటి ఆహారం తీసుకున్నా.. ఏసీ గదు ల్లో ఉన్నా ఆస్తమా సమస్య పెరుగుతుంది. నిర్లక్ష్యం చేస్తే ఇన్‌ఫెక్షన్ అయ్యే ప్రమాదముంది. వైద్యం ఆలస్యమైతే ఊపిరితిత్తుల్లోకి నీరు చేరుతుంది. దీంతో ఊపిరితిత్తుల పొరలు ఉ బ్బిపోయి శ్వాస కష్టంగా మారుతుందని డా క్టర్లు హెచ్చరిస్తున్నారు.

**చలికాలం.. వెచ్చని నేస్తాలు**

చలి తీవ్రత పెరుగుతున్నది. సాయంత్రం నుంచే చల్లటి గాలి వీస్తున్నది. ఉదయం 9 అ యితే గానీ చలి తగ్గడం లేదు. ఈ క్రమంలో చలిని తట్టుకునేందుకు ప్రజలు స్వెటర్లు ధరిస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాలు వెలిశాయి. మధ్యప్రదేశ్, రాజస్థా న్ వంటి ప్రాంతాల నుంచి తెచ్చిన స్వెటర్లు, దుప్పట్లు నాణ్యతతోపాటు ధర తక్కువగా ఉండడంతో ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.

**ఆహారంలో మార్పులు అవసరం..**

చలికాలంలో సమతుల ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా జామ, దానిమ్మ, బొప్పాయి, సంత్ర, అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయి. వి టమిన్ సీ ఉన్న పండ్లు జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి కా పాడుతాయి. మరీ పచ్చిగా ఉన్నవి, బాగా పండినవి కాకుండా మధ్యస్తంగా ఉన్నవి ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.చలికాలంలో సహజంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. జలుబు, దగ్గు, వంటివి త్వరగా వస్తాయి. ఆహారం అరుగుదల తక్కువగా ఉంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు తీసుకోవాలి. మనిషి శరీరానికి యాంటీ యాసిడ్స్ ఎంతో అవసరం. గుడ్లు, చేపల్లో ఇవి అధికంగా లభిస్తాయి. జింక్ ఉండే బాదం వంటి ఆహారాన్ని అధికంగా తీసుకోవాలి. రోగకారక క్రిములతో పోరాడే పెరుగును తీసుకోవడం ఉత్తమం.



ఎప్పటికప్పుడు వండిన వంటలనే తినాలి. సాధ్యమైనంత వరకు బయట ఆహారానికి దూరంగా ఉండాలి. మార్కెట్‌లో లభిస్తున్న నల్లద్రాక్ష చర్మ సంరక్షణకు దోహదం చేస్తున్నది. వీటిలో విటమిన్ ఏ, బీ1, బీ2 ఉంటాయి. పిల్లల్లో కడుపునొప్పికి నివారణిగా పని చేస్తాయి.

**జాగ్రత్తగా ఉండాలి :** ప్రతిరోజూ బయటకు వెళ్లే వారు ఎక్కువశాతం శరీరాన్ని కప్పి ఉంచే వస్త్రాలు ధరించాలి. అధిక సమయం ఏసీల్లో గడపకపోవడం మంచిది. ఎండకు వెళ్లాలనుకుంటే సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. స్నానానికి సాధారణ సబ్బు స్థానంలో గ్లిజరిన్ ఆధారత సబ్బులను ఉపయోగించాలి. లేదా ఖర్చు తగ్గించుకోవాలనుకునే వారు ఇంట్లోనే అందుబాటులో ఉండే శనగపిండితో స్నానం చేయాలి. స్నానం చేసే ముందు రెండు చెంచాల నూనెను నీటిలో వేయడం ద్వారా చర్మం మృధుత్వాన్ని కాపాడుకునే అవకాశం ఉంది.

లి రాత్రివేళల్లో నిద్రించే ముందు మోచేతులు, మోకాళ్లు పగలకుండా నూనెలు, లేపనాలు రాసుకుంటే మంచిది. థైరాయిడ్ తరహా సమస్యలు ఉన్న వారు పైజాగ్రత్తలతో పాటు ఇంట్లో సాక్స్‌లు ధరించడం మేలు. పొగమంచు బారిన పడకుండా మాస్కులు ధరించాలి. దగ్గు, జలుబు, ఫ్లూ, జ్వరం ఉంటే ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకోవాలి. అవసరమైతే వైద్యుడిని సంప్రదించాలి. మధుమేహం, గుండెజబ్బులు ఉన్న వారు శరీరంపై గీతలు పడకుండా జాగ్రత్తపడాలి. శరీరం పొడిబారకుండా, తడిగా ఉండేలా చూసుకోవాలి. గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. బాగా వేడిగా ఉన్న నీళ్లు వాడకూడదు.

లి వాహనాలు నడిపే వారు చేతులకు గ్లౌజ్‌లు ధరించాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు. ఇటువంటి జాగ్రత్తలు పాటిస్తూ... ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ చలికాలాన్ని ఆస్వాదిద్దాం.

# పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..
## ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎస్పీ

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచించారు. గురువారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో హైదరాబాద్ కు చెందిన చిరంజీవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ చిరంజీవి హాస్పిటల్స్ కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చని, ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయపడుతుందన్నారు. పోలీస్ కుటుంబాలు, రిటైరైన పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించే అవకాశం కల్పించినందుకు హాస్పిటల్ వైద్యులు ఎస్.పి కి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం ఇ.సి.జి, 2 డి ఇకో, వెరికోసిస్ సమస్యలకు సంబందించిన డాప్లర్ స్కానింగ్, అలాగే నరాల సంబంధిత సమస్యలను గుర్తించడానికి ఎ.బి.ఐ, టి.బి.ఐ వంటి అత్యాధునిక పరీక్షలు నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కిన్, ఆర్థో పెడిక్స్, జనరల్ సర్జరీ, ఎండోవాస్క్యులర్ సర్జన్ తదితర స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. డా.కె.సంజీవ రావు(జనరల్, వెరికోస్ సర్జన్), డా. శిల్ప పొన్నాడ( డెర్మటాలజి), డా.కె.కృష్ణవంశీ(ఆర్థో), డా.జి.జయశ్రీ(జనరల్ సర్జన్), డా.సిద్దార్థ రెడ్డి (జనరల్ సర్జన్) శిబిరం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి కె.ప్రకాష్ బాబు, ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య , ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు , తదితరులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలి
## ఏఐసీసీ కోఆర్డినేటర్ ఎంపీ విజయ్ వసంత్

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం రూరల్ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలని ఏఐసీసీ కోఆర్డినేటర్ కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్ తెలిపారు కమలాపురం మండల పరిధిలోని కొప్పూరు వారి పల్లె గ్రామ సమీపంలో నిర్వహించిన కమలాపురం నియోజకవర్గంలో సంఘటన్ సృజన్ అభియాన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అందుకు అనుగుణంగా ఇప్పటినుంచే గ్రామస్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు పార్టీ అధికారంలోకి రావాలన్న అభివృద్ధి చెందాలన్నా కార్యకర్తలే ముఖ్యమని అలాంటి కార్యకర్తలను గ్రామస్థాయిలో సిద్ధం చేసుకోవాలన్నారు 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ దేశం మళ్ళీ అభివృద్ధి పట్ల పడుతుందన్నారు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చెప్పిన విధంగా పేదరిక నిర్మూలన ధ్యేయంగా అభివృద్ధి ధ్యేయంగా రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని ఆయనకు మనందరం మద్దతుగా నిలవాలన్నారు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలంటే ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు ప్రతి గ్రామంలో కమిటీలు వేయాలని మండల నియోజకవర్గ జిల్లా స్థాయి కమిటీలను పూర్తి చేయాలన్నారు పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి రాబోవు కాలంలో మంచి రోజులు వస్తాయని అందుకు కొంత సమయం పడుతుందని అధైర్య పడవద్దని మన ముందు మంచి రోజులు ఉన్నాయన్నారు మాట్లాడుతున్న ఏఐసీసీ పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి రాబోవు కాలంలో మంచి రోజులు వస్తాయని అందుకు కొంత సమయం పడుతుందని అధైర్య పడవద్దని మన ముందు మంచి రోజులు ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తమటం వెంకట నరసింహులు , లీగల్ సెల్ చైర్మన్ సోమశేఖర్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి కడప జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లకుంట శ్రీరాములు మరియు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మీగడ అశోక్ కుమార్ రెడ్డి మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొట్టిపాటి రెడ్డి అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రైతు కార్మిక బిసి ఎస్సి శాఖల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బహుళ పంటల సాగు భళా!

## రైతు నుండి మార్గదర్శిగా ప్రతాప్ రెడ్డి ప్రేరణాత్మక ప్రయాణం

## ప్రకృతి సాగుతో 100 మంది రైతులకు స్ఫూర్తి

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

తల్లిదండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన 1.39 ఎకరాల కొద్దిపాటి భూమిలో సూక్ష్మ సాగు విధానంలో.. వ్యవసాయం,ఉద్యాన పంటలను కలిపి తనకు వచ్చిన ఆలోచనతో బహుళ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను ఆర్జిస్తున్నారు వేంపల్లె మండలం పాములూరు గ్రామానికి చెందిన రైతు ఎం. ప్రతాప్ రెడ్డి. సాధారణ రైతుగా వ్యవసాయంలో అడుగిడిన ఆయన ప్రస్తుతం 100 మంది రైతులకు మార్గదర్శిగా నిలిచి.. జిల్లా రైతాంగానికే ఆదర్శంగా నిలిచారు.

### సాగు ప్రస్థానం ఇలా

కేవలం పంటలను సాగు చేయడమే కాదు వేసిన ప్రతిపంటలోనూ లాభాలు వచ్చే విధంగా ప్రణాళికబద్ధంగా వ్యవసాయం చేస్తున్నాడు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలు, సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ సాగులో వెనుకడుగు లేకుండా ముందుకు సాగుతున్నారు. వాతావరణ పరిస్థితులతో పాటు,మార్కెట్ మీద కూడా అవగాహన ఉన్న ఆయన.. గతంలో గత రసాయనిక సాగు పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయం చేస్తూ వచ్చారు. 2016 వరకు ఈ రీతినే సాగు చేసిన ఆయన వేంపల్లి ఐసిఆర్పీగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కాసిమ్, నాగ శేషయ్యల మార్గ దర్శకత్వం లో ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను గ్రహించారు.నేల ఆరోగ్యం, పంట నాణ్యత,అలాగే మనిషి ఆరోగ్యం మెరుగుపడే అంశాలను వివరించడంతో ప్రేరణ పొందిన ఆయన ప్రకృతి వ్యవసాయాన్ని 2016 లో ప్రారంభించారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలను పట్టుదలతో అమలు చేస్తున్న ప్రతాప్ రెడ్డి పనితీరును గుర్తించి,2018 సంవత్సరంలో ఆయనను ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ అధికారులు ఆయనను వేంపల్లి ఐసిఆర్పీగా ఎంపిక చేశారు. ఐసిఆర్పీ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రతాప్ రెడ్డి ఇప్పటి వరకు 80 నుండి 120 మంది రైతులను ప్రకృతి వ్యవసాయానికి మార్చడంలో కీలక పాత్ర పోషించారు.



మొదట్లో ప్రధాన పంట గా స్వీట్ ఆరెంజ్ సాగు చేస్తూ, దాని పంట కాలం ఎక్కువ కావడంతో మధ్యలో ఆర్థిక ఇబ్బందులు రాకుండా బంతి, కంది మొక్కలు,వాటి మధ్యలో ఆకుకూరలు వంకాయను ఇంటర్‌క్రాప్స్‌గా పండిస్తున్నారు.అలాగే బోర్డర్ క్రాప్స్‌గా బొప్పాయి,మునగ, సీతాఫలం,కొబ్బరి చెట్లు నాటారు.దీంతో వ్యవసాయం లాభదాయకమవడమే కాకుండా భూమి పూర్తి స్థాయి లో వినియోగంలోకి వస్తోందనే నిజాన్ని సొంత గ్రామస్థులకే కాకుండా చుట్టూ పక్కల గ్రామ రైతులకు కూడా తెలిసేలా చేశారు.

బహుళ పంటల ద్వారా.. పంటకు అయ్యే పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు, పంట ఆరోగ్యం మెరుగుపడేందుకు ద్రవ జీవామృతం, ఆగ్నాస్త్రం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి ప్రకృతి ద్రావకాలను వినియోగిస్తున్నారు.వీటి వాడకంతో నేలలో సూక్ష్మ జీవుల సంఖ్య పెరిగి, నేల ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా, రసాయనాలు లేని ఆరోగ్యకరమైన దిగుబడి కూడా లభిస్తోంది.మరో వైపు సూక్ష్మ నీటిసాగు పద్ధతులు కూడా.. నీటి ఎద్దడిని అధిగమించడానికి,నీటి వృధా ను అరికట్టడం లో ఎంతో ఆయనకు ఉపయుక్తం అయింది.సాగుబడి విధానం లో ప్రతాప్ రెడ్డి చూపిస్తున్న నిబద్ధత,రైతుల్లో తీసుకు వస్తున్న మార్పు వేంపల్లి మండలం లో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ఒక ప్రేరణగా నిలుస్తోంది.

### పంట సాగులో మెళుకవలు తప్పనిసరి..! : రైతు ప్రతాప్ రెడ్డి

విజయం వెనుక అనేక అపజయాలు కూడా ఉంటాయన్నది నిజమని అంటున్నారు రైతు ప్రతాప్ రెడ్డి.అందుకే చిన్న రైతులు ఏ పంట వేసినా పలు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.ఏ పంటలను సాగు చేసిన వాటికి సంబంధించి పంట సాగులో మెళుకవలు,మార్కెటింగ్ సదుపాయం తోపాటు వీలైనంత వరకు సేంద్రీయ ఎరువుల సాగు కూడా కీలకమన్నారు. పంటలన్నీ సక్సెస్ అయ్యే అవకాశాలు తక్కువని,కానీ వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న సమయంలో కనీసం రెండు పంటలైనా రైతును నష్టాల నుండి బయట పడేస్తున్నాయంటున్నారు. అన్ని పరిస్థితులు అనుకూలిస్తే రైతులు అన్ని విధాల బాగుంటారు అని చెబుతూ.. ప్రకృతి వైపరీత్యాల పరిస్థితుల నేపథ్యంలో రైతులు చాలా వరకు నష్టపోతున్నారు. రైతులు కూడా ఏదో ఒక పంట లో లాభం వచ్చిందని అందరూ అదే పంటను సాగు చేయకుండా,డిఫరెంట్ గా ఆలోచించి పంటలు సాగు చేయాలంటున్నారు.ప్రభుత్వం కూడా రైతులకు మార్కెటింగ్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలుపుతున్నారు.బహుళ పంటలను సాగు చేసేందుకు అవసరమైన మెళుకవలు, జాగ్రత్తలు తీసుకొనే విషయం లో హార్టికల్చర్ అధికారులు, ప్రకృతి వ్యవసాయ అధికారులు బాగా సహకరిస్తున్నారన్నారు.

బహుళ పంటల వలన లాభాలు..

పెరిగినఆదాయం: ఒకేసారి అనేక రకాల పంటలు పండించడం ద్వారా ఆదాయం పెరుగుతుంది.

తగ్గిన ఖర్చులు: సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పద్ధతులు పాటించడం వలన బయటి నుండి కొనేఎరువులు, పురుగుమందుల ఖర్చులు తగ్గుతాయి.

మెరుగైనభూసారం: అంతర పంటలు, సేంద్రీయ ఎరువుల వాడకంతో భూమి సారవంతంగా మారుతుంది.

తగ్గిన రిస్క్:. ఒక పంటకు అనుకూలించని వాతావరణం ఏర్పడినా, ఇతర పంటలు లాభదాయకంగా ఉంటాయి.

సమర్థవంతమైన భూమి వినియోగం: చిన్న ఖాళీ ప్రదేశాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు.

అధిక దిగుబడి: తక్కువ నీటి వాడకం వల్ల దిగుబడి పెరుగుతుంది.



# స్వర్ణ కమలాపురమే నా లక్ష్యం - ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం

## కమలాపురంలో విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రారంభం

## పేదరిక నిర్మూలన, యువతకు ఉద్యోగావకాశాలే ప్రాధాన్యం

## స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యంతో కమలాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి

## ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి..



**కమలాపురం, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగుతున్న కృషికి అనుగుణంగా, కమలాపురాన్ని స్వర్ణ కమలాపురంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, గురువారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయంను ఆయన ప్రారంభించారు, ప్రారంభానికి ముందు స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యేను ప్రజలు వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు, అంగన్వాడి సెంటర్లపై వస్తున్న అనవసర ఆరోపణలను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వచ్చిన అర్జీలను కూడా స్వీకరించారు, తదుపరి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం స్వర్ణ ఆంధ్ర 2047' లక్ష్యంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని, అదే ధోరణిలో కమలాపురం అభివృద్ధికి హింసెల్ఫ్ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు, ప్రతి ఇంటికి తాగునీరు, మెరుగైన విద్య, ఆరోగ్యం అందించడంతో పాటు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు, కమలాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు, ప్రజల సమస్యల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయంలో ప్రతిరోజూ అర్జీలు స్వీకరించి తక్షణమే అధికారులకు పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపుల్ కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు, యువత నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక చర్చలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు, రైతులకు మేలు చేసే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు, ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడం లక్ష్యంగా చిన్న పరిశ్రమలను నియోజకవర్గ కేంద్రంలో కూడా ఏర్పాటు చేయేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు, పాఠశాలల అభివృద్ధి, కొత్త భవనాలు, క్రీడా సదుపాయాలు, విద్యార్థులకు అవసరమైన వసతుల కోసం త్వరలో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు, సాగర్ నీటిపారుదల ప్రాజెక్టును త్వరలో పూర్తి చేస్తే నియోజకవర్గంలో వేల ఎకరాలకు నీటి అనుకూలం అవుతుందని, అందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, కడప ఆర్డిఓ జాన్ ఎర్విన్ కమలాపురానికి ప్రత్యేక అధికారి కావడం వలన అభివృద్ధి అంశాలపై కలెక్టర్‌తో వేగవంతమైన సమన్వయం జరిగి పనులు త్వరగా పూర్తి అవుతాయని చెప్పారు, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, సిబ్బంది పనితీరులో మెరుగులు దిద్దటం వంటి అంశాలను కూడా ప్రణాళికాబద్ధంగా చేపడతామని తెలిపారు, ప్రతి అడుగు ప్రజల అభివృద్ధికె ప్రజల క్షేమం కోసం పార్టీ కట్టుబడి పని చేస్తోంది. అన్ని విధాలుగా ప్రజలకు



అండగా ఉంటామన్నారు..